సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
16 వ వసంతంలోకి
గురువారం 24 నవంబర్ 2022


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

# ' స్పెషల్ సమ్మరీ రివిజన్ ' వేగవంతంగా జరగాలి



- తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలి.
- 18 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలి
- స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రాధాన్యత మరింత పెరగాలి.
- స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో ఓటరు నమోదు,మార్పులు చేర్పులకు నిర్వహిస్తున్న స్పెషల్ సమ్మరి రివిజన్ మరింత వేగవంతంగా జరగాలని స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాకు వచ్చిన ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మున్సిపల్ కమిషనర్లు.రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఏఈఆర్ఓ లు,బి ఎల్ ఓ లు, బూత్ లెవెల్ సూపర్వైజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వివరాలు 2లో

# వివిధ మండలాల్లో... సిసి రోడ్లకు 3.9కోట్లు

## మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ : మెదక్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని మెదక్ ఎమ్మెల్యే శ్రీమతి ఎం.పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హవేలీఘనపూర్ మండలం పరిధిలోని నాగపూర్ - రూ. 20 లక్షలు,మెదక్ మండల పరిధిలోని రాజ్ పల్లి -30 లక్షలు, ఖాజిపల్లి -20 లక్షలు, మల్కాపూర్ తాండ కు -20 లక్షలు,నిజాంపేట మండలం

**నస్కల్ గ్రామానికి-**

20 లక్షలు, నందగోకుల్ 10 లక్షలు, పాపన్నపేట మండలం ఏడుపాయల- 40 లక్షలు,నార్సింగి,లక్ష్మీ నగర్, శానాయపల్లి గ్రామాలకు 10 లక్షల చొప్పున - 30 లక్షలు,రామతీర్థం - 19 లక్షలు, పొడిచన్పల్లి -10 లక్షలు.రామంపేట మండలం కోనాపూర్ గ్రామానికి-50 లక్షలు, దంతపల్లి గ్రామానికి 10 లక్షలు.శంకరంపేట (ఆర్ )మండలం సూరారం -20 లక్షలు కామారం -10 లక్షలు మంజూరు అయ్యాయి.ఈ నిధులు మంజూరు చేసిన గౌరవ ముఖ్య మంత్రివర్యులు కేసీఆర్ , మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు హరీష్ రావు పంచాయతీరాజ్ మంత్రివర్యులు ఎర్రవల్లి దయాకర్ రెడ్డి లకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### సదాశివపేట మున్సిపాలిటీలో...

# పేరుకుపోయిన సమస్యలు

## పైసలు మంజూరైన పనులు కావడం లేదు



వివరాలు 3లో

### నిర్మాణ పనుల్లో భద్రతకు

# ప్రాధాన్యత ఇవ్వాలి

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పాఠశాల పునరుద్ధరణ పనుల్లో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 15 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేత



వివరాలు 6లో

# జహీరాబాద్... మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- సుమారు నాలుగు గంటల పాటు అధికారులను విచారించిన ఏసీబీ అధికారులు
- భవన నిర్మాణం అనుమతుల విషయంలో మూడు లక్షల డిమాండ్ చేయడంతో పట్టుబడ్డ కమిషనర్, అధికారులు
- మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులతో ఉలిక్కిపడి న అధికారులు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డిఎస్పీ ఆనంద్





జహీరాబాద్, మేజర్ న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏసీబీ అధికారులు సుమారు నాలుగు గంటలపాటు సోదాలు నిర్వహిం చి దాడులు చేశారు. ఈ సంద ర్భంగా ఎసిబి డిఎస్పీ ఆనంద్ కథనం ప్రకారం హైదరాబాద్ కు చెందిన నిసార్ జహీరాబాద్ పట్టణంలో ఇటీవల ఓ భవనాన్ని కొనుగోలు చేశారన్నారు. భవనం మోటిషన్ నిమిత్తమై మున్సిపల్ అధికారులు మూడు లక్షల డిమాండ్ చేశారని ఆయన చెప్పా రు. మున్సిపల్ అధికారులచుట్టూ తిరిగి విసిగుచెందిన బాధితుడు నిసార్ తమను ఆశ్రయించాడన్నా రు. ఆయన ఫిర్యాదు మేరకు మున్సిపల్ కార్యాలయంలో తమ సిబ్బందితో సోదాలు నిర్వహించ డ మైందన్నారు. కార్యాలయంలో పనిచేసిన ఓ అధికారి చేతుల మీదుగా రెండున్నర లక్షలు తీసుకోవడ మైందన్నారు. ఆ రెండున్నర లక్షలను మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు తో పాటు మేనేజర్ మనోహర్ మరో ఉద్యోగి రాకేష్ తలా కొంత తీసు కోవడ మైందన్నారు. ఈ మేరకు వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని విచారించగా వాస్తవమని ఒప్పుకు న్నారన్నారు. ఈ మేరకు స్వాధీనం చేసుకోవడంతో పాటు వారిని అదుపులోకి తీసుకోవడమైంద న్నా రు. ఈ మేరకు వారిపై కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ చెప్పారు. ఈ ధాడుల్లో ఎసిబి సిఐలు , తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం

-పనుల కాలపరిమితి పూర్తైనా అదనంగా అనుమతులు
-రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న పనులు
-నిత్యం ఇబ్బందులు పడుతున్న ప్రజలు
-పనులుత్వరితగతిన పూర్తయ్యే లా చర్యలు:అధికారులు





జహీరాబాద్ మేజర్ న్యూస్: అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం, వీటన్నిటికీ తోడుగా బిల్లులుసకాలంలో అందక పోవ డంతో రైల్వేఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. గత రెండున్నరేళ్ల కిందట ప్రారంభ మైన పనులు ఇప్పటికీ అసంపూర్తి దశలోనే ఉన్నాయి.పనులు నత్త నడకన కొనసాగడం వల్ల ప్రజలు ప్రతిరోజ ఇబ్బందులు పడుతు న్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో పూర్తై అందుబాటులోకి వస్తే తమకు రైల్వేగేటు వద్ద ఇబ్బం దులు తొలగిపోతాయని ప్రజలు భావిస్తున్నప్పటికి పనులు నత్త నడకన సాగడంవల్ల నిత్యం ఇబ్బం దులు తప్పడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయి తే సకాలంలో





సకాలంలో బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ నత్త నడకన పనులను కొనసాగించ డంతో అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. పనులను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్ కు అధికారులు మస్కా కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి.రెండేళ్లకాలంగా పను లు ఇంకను కొనసాగుతున్నాయం టే ప్రభుత్వ పనితీరు ఏవిధంగా ఉందనేది ఇట్టే అవగతమవుతుం దన్నారు. ప్రజల, ప్రజాప్రతి నిధుల వత్తిడి ప్రభావంతో అధికారులు కూడా పనులను త్వరలోనే పూర్తి చేసేందుకు తహతహలాడుతు న్నప్పటికీ పనుల్లో మాత్రం వేగం పెరగడంలేదు. ఏది ఏమైనా పను లనుత్వరితగతిన పూర్తి చేయించి రైల్వేఓవర్ బ్రిడ్జిని అందుబాటు లోకితేవాలని ప్రజలు కోరుతున్నా రు.

**-రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపనులు ఇలా**

జహీరాబాద్ పట్టణంలోని ఎడ్ల బజార్ వద్ద నిర్మితమవుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి సుమారు 700 మీటర్లపొడవుతో కూడుకొని ఉంది.ఓవైపు 450మిటర్లు,మరో వైపు 3500 మీటర్లు పోడవుతో నిర్మితంకానుంది.రోడ్డు వెడల్పు 21 మీటర్ల పొడవు,అలాగే రోడ్డుకు ఇరుపక్కల సర్వీస్ రోడ్డు 5.5 ఝ వెడల్పుతో ఏర్పాటు చేయనున్నా రు. ఇకపోతే సర్వీస్ రోడ్ పక్కన ఇరుపక్కల1.5 మీటర్ల పొడవు డ్రైనేజ్ కాలువను నిర్మించనున్నా రు. 2018-19 సంవత్సరంలో రూ.99 కోట్ల వ్యయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు మంజూర య్యాయి.రైల్వేఓవర్ బ్రిడ్జి ఏడు కిలోమీటర్లు పొడవు,46 స్లాబు లు,42 పిల్లర్లతో నిర్మితమవుతుం ది.దాదాపు ఇప్పటివరకు 60% పనులు పూర్తయ్యాయని, మార్చి లోపు బ్రిడ్జినిర్మాణం పనులు పూర్త య్యేలా చర్యలు చేపడుతున్నా మని అధికారులు వివరించారు.

**-పనుల్లో వేగంపెంచేలా చర్యలు: అధికారులు**

రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల విషయంలో జరుగుతున్న తాత్సా రం విషయమైఆర్అండ్ బి డీఈ. నర్సింహులు, ఏఈ సంధ్యలను వివరణకోరగా పనులుత్వరితగతి న చేపట్టేలా కాంట్రాక్ పై నిత్యం వత్తిడి తెస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 60%పనులు పూర్తయ్యా యని,మార్చిలోపు బ్రిడ్జినిర్మాణం పనులుపూర్తయ్యేలా చర్యలు చేప డుతున్నామని చెప్పారు.వివిధ కారణాలవల్ల పనులు నత్తనడక న కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈవిషయాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు,నాయకులకు బ్రిడ్జి నిర్మాణం పనులు, క్షేత్రస్థాయి వివరాలను తెలియజేస్తున్నట్లు చెప్పారు.పనులను త్వరలో పూర్త య్యేలా చర్యలు చేపడుతున్నా మని వారుచెప్పారు.

# ‘ స్పెషల్ సమ్మరీ రివిజన్ ’ వేగవంతంగా జరగాలి

మొదటిపేజీ తరువాయి...

స్పెషల్ సమ్మరీ రివిజన్-2022, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, స్పెషల్ క్యాంపెయిన్ డేస్, తదితరాల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ,ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరి రివిజన్ నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఓటరు జాబితాను సవరణ చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు.జనవరి 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పనిసరిగా తమ పేరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారు కూడా అడ్వాన్స్ గా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొత్త ఓటరు నమోదుకై ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండాలన్నారు.బి.ఎల్.ఓలు, ఆయా అధికారులు సమన్వయంతో పని చేసి తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు.ఓనరబుల్ గ్రూప్స్ ను గుర్తించి (దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్) వారందరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా చొరవ చూపాలని తెలిపారు.మున్సిపాలిటీలలో ప్రత్యేక దృష్టి సారించి ఓటర్ నమోదు, స్వీప్ కార్యక్రమాలు జరపాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రౌండ్ లెవెల్ లో జరుగుతున్న పనిని మానిటరింగ్ చేయాలని ఆయా అధికారులకు సూచించారు.18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించుటకు కళాశాలలలో స్పెషల్ క్యంపైన్ నిర్వహించాలని తెలిపారు.ఓటర్ నమోదు, ఓటర్ జాబితా సరి చూసుకోవడానికి ఈనెల 26, 27 మరియు డిసెంబర్ 3, 4 తేదీలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా రోజులలో ప్రతి పోలింగ్ స్టేషన్లో బిఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. బూత్ స్థాయి అధికారి అందించే సేవలకు సంబంధించిన పోస్టర్లను ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రదర్శించాలని సూచించారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ఓటు హక్కు నమోదు పై విస్తృతంగా ప్రచారం చేయాలనీ తెలిపారు.జిల్లాలో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు క్లెయిమ్స్ కు సంబంధించి దరఖాస్తులను డిసెంబర్ 8 వరకు స్వీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గల ఓటర్లు , పోలింగ్ కేంద్రాలు, నూతన ఓటర్ల నమోదు వివరాలు, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పురోగతి, తదితర అంశాలను స్వీప్ కన్సల్టెంట్ కు వివరించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమం లో భాగంగా అన్ని కాలేజిలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించి వారిచే ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 26, 27 మరియు డిసెంబర్ 3, 4 తేదీలలో ప్రత్యేక క్యాంపేన్ నిర్వహిస్తున్నామని వివరించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకొనుటకు అవకాశం కల్పించినందున అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లేవల్ అధికారులు ముసాయిదా ఓటరు జాబితాతో అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ఓటరు నమోదుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఓటర్ నమోదు విషయమై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు.జిల్లాలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, యువతను భాగస్వాములను చేసి వంద శాతం ఓటరు నమోదు తో పాటు తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేసేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిపిఓ సురేష్ మోహన్, డి పి ఆర్ ఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎ ఈ ఆర్ ఓ లు, బూత్ లెవెల్ అధికారులు, బిఎల్ఓ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శరత్ ను స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్ కలిసారు.ఈ ఆర్వోలు , ఏ ఈ ఆర్ వో లు, ఇతర అధికారులతో ఆయన మాట్లాడారు.అంతకుముందు తారా డిగ్రీ కళాశాలను సందర్శించిన స్వీప్ కన్సల్టెంట్ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరూ ఓటరు నమోదు యాప్లో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, ఓటు శక్తివంతమైన ఆయుధమని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మంత్రి హరీష్ రావును కలిసిన మండల మహిళా ప్రజాప్రతినిధులు



మునిపల్లి, మేజర్ న్యూస్ : ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్ రావును సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మునిపల్లి మండల మహిళ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మునిపల్లి మండల జడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్, ఎంపీపీ శైలజా శివ శంకర్ ల తో పాటు మునిపల్లి మండలంలోని చెందిన ఎంపీటీసీ లు, సర్పంచులతో కలిసి మంత్రిని కలిశారు. అనంతరం మంత్రి సూచనతో సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ తో కలిసి సిద్దిపేటలో పర్యటించి కోమటి చెరువు తదితర అభివృద్ధి పనులను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతం మన తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలోనే ఆదర్శ ప్రాంతంగా అభివృద్ధి చెందిందని ప్రతి అభివృద్ధి పనిలో హరీష్ రావు ఆలోచన విధానం వారి శ్రమ కనిపించిందని ప్రతి ఒక్కరూ మంత్రి హరీష్ రావును ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి వైపు ప్రయాణించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లక్ష్మి నాగేష్, స్వప్న భాస్కర్, సర్పంచులు కీర్తి కుమారి, సంగీత రమేష్, స్వప్న శశికుమార్, శివ జ్యోతి బసంతి, విమలమ్మ, బసమ్మ, బిందు రామకృష్ణ, స్వప్న భాస్కర్, అనిత పాండు, యాదమ్మ అశోక్, అరుణ విశ్వనాథం పాల్గొన్నారు.

# జంకుతున్న వాహనదారులు



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : గత కొద్దికాలంగా జిల్లా కేంద్రంలో లో చౌరస్తాల పైన హెల్మెట్ లేదని, ఇంకా ఇతరత్రా కారణాలతో ఆటోమేటిక్ చలాలు వేయడం వల్ల వాహన దారులు జంకుతున్నారని 17 వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి రాదా వేణుగోపాల్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం రోజున వారు విలేకరులతో మాట్లాడుతూ ముందు నుంచి వెనక నుండి క్లిక్ క్లిక్ మంటు వాహనదారులను ఫోటోలు తీయడం చలాన్లు వెయ్యడం జరుగుతుందని అన్నారు. ప్రజలు, వాహనదారులు వెళ్ళాలంటే నడపాలంటే భయపడుతున్నారని చెప్పారు. సామాన్య ప్రజలపై కూడా ఇలా భారం వెయ్యడం సరైంది కాదని సూచించారు. ప్రజలు భారంగా వ్యవస్థ పని చేయడం చాలా బాధాకరమని అన్నారు గత నెల రోజుల క్రితం సిపి శ్వేతను కలిసి వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. పోలీస్ అధికారులు కూడా ఆటోమేటిక్ చలాన్ల వ్యవస్థను ప్రజలకి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

## బాధిత కుటుంబానికి డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య పరామర్శ



మిరుదొడ్డి..మేజర్ న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన మండల పరిధిలోని గుర్రాలపల్లి ఉపసర్పంచ్ రవి తండ్రి అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య బుధవారం ఉదయం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శలో బేగంపేట సర్పంచ్ ప్రతాప్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కడవేర్గు రమేష్,అయితం శ్రీనివాస్ ఉన్నారు.

# సదాశివపేట మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలు

### పైసలు మంజూరైన పనులు కావడం లేదు




సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ. 25 కోట్లు మంజూరై తొమ్మిది నెలలు గడుస్తున్నా పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. గుర్తించిన పనులను చేపట్టేందుకు ఆగస్టు 28న మొదటిసారి టెండర్లు పిలిచాచినా ఎవరూ ముందుకురాలేదు. ఇక అప్పటి నుంచి నవంబరు వరకు ఆరుసార్లు టెండర్లు పిలిచినా అర్హత ఉన్న క్లాస్ వన్ కాంట్రాక్టర్లు స్పందించకపోవడం గమనార్హం. ఒకరిద్దరు కాంట్రాక్టర్లు స్పందించినా ఉన్నతాధికారులు వివిధ కారణాలతో వారి టెండర్లను రద్దు చేసినట్టు తెలిసింది. ముఖ్యమంత్రి కేటాయించిన స్పెషల్ ఫండ్తో మున్సిపాలిటీల దశ మారుతుందని ఆశలు పెట్టుకుంటే నిరాశే మిగులుతున్నది. సీఎం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జిల్లాలోని ప్రతీ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఇందులో భాగంగా గత ఫిబ్రవరి 23న సదాశివపేట మున్సిపాలిటీకి రూ. 25 కోట్లు మంజూరయ్యాయి. దీంతో సదాశివపేట పట్టణంలో వార్డులు అభివృద్ధి బాట పడతాయని కౌన్సిలర్లు, ప్రజలు సంబరపడ్డారు. ఈ నిధులతో చేపట్టడానికి పట్టణంలో 324 పనులను గుర్తించి టెండర్లు పిలిచారు.

## ఎస్బిఐ ఖాతాదారుల సేవ కేంద్రం సేవలు వినియోగుంచుకోవాలి

దౌల్తాబాద్, నవంబర్ 23, మేజర్ న్యూస్: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్బిఐ ఖాతాదారుల సేవ కేంద్రం సేవలు వినియోగుంచుకోవాలని ఆపరేటర్ ఆనంద్ అన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా , అటల్ పెన్షన్ యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీ లోకి గరుగుల సుధాకర్తో పాటు పలువురు చేరిక



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 5 లక్షలు చల్మెడ గ్రామానికి సంబంధించి ముదిరాజ్ సంఘ భవనానికి 5 లక్షలు గ్రామంలో సిసి రోడ్లకు 20 లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్వగృహంలో బుధవారం టిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా నిజాంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గరుగుల సుధాకర్,బెల్లా సిద్ధరాములు,గవ్వల చంద్రం,కొమ్మాటరవి,కొమ్మాట శ్రీనివాస్,మేకల దుర్గయ్య,మేకల కిషన్,టిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై అభివృద్ధి పదంలో నడవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సమక్షంలోటిఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.అనంతరం చల్మెడ గ్రామంలో కామారెడ్డి జిల్లా బీబీపేట నుండి చల్మెడ గ్రామ రైతులకు వచ్చే విద్యుత్ సమస్యపై విద్యుత్ ఎస్సీ తో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలవకుండా కరెంటు పునరుద్ధరించాలని.ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని రైతులకు భరోసా కల్పించారు. దీంతో చల్మెడ రైతులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు .ఈకార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, నిజాంపేటఎంపీటీసీ లహరికిష్ట రెడ్డి, బాల్ రెడ్డి,ఉపసర్పంచులు ,కొమ్మాట బాబు,తుమ్మల రమేష్,పప్పులసిద్ధిరామిరెడ్డి, ఆముదరాజు,రైతు సమన్వయ సమితి భాస్కరరావు,కోఆర్డినేటర్ కొమ్మట చంద్రం,బాలయ్య కమిటీ చైర్మన్ఆకులమహేష్, వార్డు మెంబర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మరణంతో అనాదలైన పిల్లలు

- గుండె నొప్పితో తండ్రి మరణం....
- కుటుంబాన్ని పోషించలేక తల్లి ఆత్మహత్య...
- బిక్కుబిక్కుమంటూ పిల్లల ఆవేదన






మిరుదొడ్డి ,మేజర్ న్యూస్ : తల్లి బలవన్మరణంతో పిల్లలు అనాదలైన సంఘటన మండల పరిధిలోని మోతె గ్రామంలో నెలకొంది.వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన కొత్త నాగిరెడ్డి వయస్సు (34)మే 2020 లో కరోనా కాలంలో అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించడం వల్ల అప్పటి నుండి తల్లి కొత్త జ్యోతి వయస్సు (34)కుమారుడు కొత్త రాఘవేందర్ రెడ్డి వయస్సు (12) కుమార్తె కొత్త సహస్ర వయస్సు (5) ఇద్దరు పిల్లలను తండ్రి మరణించిన రోజు నుండి ఇప్పటి వరకు వ్యవసాయ కూలీగా పని చేస్తూ పిల్లల్ని పోషిస్తున్న క్రమంలో గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగలేకపోవడం వల్ల మెరుగైన వైద్యం చేయించుకోలేక మానసికంగా కృంగి పోయి ఈ నెల 14 న బలవన్మరణానికి పాల్పడటంతో పిల్లలు అనాదలు కావడంతో బంధువులు, గ్రామస్థులు కన్నీరు పెడుతున్నారు.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# నిబంధనలు పాటించని బీ.ఈడీ కాలేజీలను సీజ్ చేయాలి

**– పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్**



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : కనీస నిబంధనలు పాటించని బీ.ఈడీ కళాశాలలను తక్షణమే సీజ్ చేయాలనీ పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. జిల్లాలో కనీస విద్య అర్హతలు లేని వారితో తరగతులను నిర్వహిస్తూ ,నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు బీ.ఈడీ కాలేజీల పై బోర్డ్ అధికారులు చర్యలు తీసుకోకుండా కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారనీ అన్నారు.తక్షణమే అన్ని బీ.ఈడీ కాలేజీలలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి ,నిబంధనలు పాటించని,విద్య వ్యాపారం చేస్తున్న కాలేజీల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతులకు అందుబాటులో యాసంగి పంట సీజన్ విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి సతీష్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలోని పలు విత్తన డీలర్ల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి సతీష్ సందర్శించి విత్తనల రికార్డ్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో మండలంలోనీ రైతులనీదరికి కావాల్సిన అన్ని రకాల పంటల నాణ్యమైన విత్తనాలని అందుబాటులో ఉంచామన్నారు.నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో అమ్మవద్ధని దుకాణ యజమానదారులకు సూచించారు.ప్రతి విత్తన డీలర్లు విత్తన స్టాక్ మరియు రిజిస్టర్లను,ధరల పట్టిక సూచిక బోర్డులను ఉపయోగించాలన్నారు. అదేవిధంగా రైతులు కూడా లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రసీదు పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ని పరామర్శించిన –కోహెడ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు



కోహెడ మేజర్ న్యూస్:ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ని హైదరాబాద్ మాదాపూర్ లోని తన నివాసంలో ఈ రోజు వారిని కలిసి వారి ఆరోగ్య యోగ క్షేమలు తెలుసు కున్న టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సీనియర్ నాయకులు కొక్కులసురేష్ కోహెడ మండల్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి కోహెడ మండలం రైతుబంధు కోఆర్డినేటర్ పేర్యాలరాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్ మాజీ సర్పంచ్ సుతారి కనకయ్య బస్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తాటిపాముల పెద్దోళ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ద్యావరా శ్రీనివాస్ లావుడియా దేవేందర్ తాటిపాముల తిరుపతి తాటిపాముల శ్రీనివాస్ షేర్ ఖాన్ మంకాల ఎల్లయ్య మైసంపల్లి శ్రీనివాస్ బిల్డర్ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మంకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాత్రియాల అర్జునవాడ స్కూల్ దత్తత తీసుకున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట మండలం పరిధిలోని కాత్రియాల గ్రామంలో అర్జున వాడ స్కూల్ ను ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి దత్తత తీసుకోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ శ్యామ్ అన్నారు ఈ స్కూల్ ను దత్తత తీసుకొని ప్రైవేట్ స్కూల్ కు దీటుగా మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది దేవేందర్ రెడ్డి సొంత నిధులతో మరియు దాతల సహకారంతో జనవరి 26వ తేదీ వరకుఅభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం అన్నారు ఈ కార్యక్రమంలో రామాయంపేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బందారి మహేందర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ నిజాంపేట్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి నిజాంపేట్ ఎంపీపీ దేశెట్టి సిద్దిరాములు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎస్ఎంసి చైర్మన్లు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# గర్భస్థ దశలోనే లోపాలు గుర్తించేందుకే స్కానింగ్

- ముందుస్తు నిర్ధారణతో ఆరోగ్యంగా బిడ్డ జననం
- డాక్టర్ చిన్మయి రాధ



మెదక్ మేజర్ న్యూస్ : పిల్లలు ఏటా కొంత మంది ఏదో ఒక లోపంతో పుడుతున్నారు. ఈ సమస్యను అధిగమించి, తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు స్కానింగ్ దోహదపడుతుందని ప్రముఖ వైద్యురాలు డా.చిన్మయి రాధ అన్నారు . బుధవారం మెదక్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. శివ దయాల్, సెక్రటరీ డా. విజయ్ కుమార్, కోశాధికారి డా. పెంటాగౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డా సురేందర్ అధ్యక్షుతన పట్టణ వైద్యులకు గర్భాశయం సమయంలో పిండం ఆకారం, అంగవైకల్యం, జన్యు పరమైన సమస్యలను స్కానింగ్ ద్వారా గుర్తించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్మయి రాధ మాట్లాడుతూ స్కానింగ్ ద్వారా 18 నుంచి 22 వారా ల పిండాన్ని స్కాన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో శిశువు అవయవ క్రమం ఏర్పడే దశలోనే లోపాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గర్భస్థ దశలోనే లోపాలను గుర్తిస్తే తగు వైద్యం అందించేందుకు వీలుంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ డాక్టర్స్ చంద్రశేఖర్, సురేష్, నవీన్ కుమార్, భాను చందర్, చంద్రమౌళి, కిరణ్ కుమార్ రెడ్డి, సూఫీ, సునంద, వీణ, శ్రావణి, జయ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు మేస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలి



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మేస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలని కోరుతూ జన జాగృతి సేన ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఏ. జగదీశ్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ 3 వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజు 31 రూపాయలు, 8 నుండి 10 వ తరగతి విద్యార్థులకు 36 రూపాయలు ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు 50 రూపాయలు కేటాయిస్తే 3 పూటలు నాణ్యమైన భోజనం ఎలా సరిపోతుంది అన్నారు.. కరోన తర్వాత నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకినయి అన్నారు..పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వం మేస్ చార్జీలు 3 వ తరగతి నుండి 7 వ తరగతి వరకు 1500, 8 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు 3000/ ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు 5000/ పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వం ధరలు పెంచక పోవడం వల్ల హాస్టల్ వార్డెన్లు అప్పులు చేసి హాస్టల్స్ నడిపిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం వెంటనే మేస్, కాస్మొటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు న్యాయం చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో బేగరి కరుణాకర్, చింత సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు ప్రజాసేవ రంగంలో కీలకపాత్ర వహిస్తున్నాయి

: టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింత ప్రభాకర్



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బుధవారం నూతనంగా హెచ్. డీ. ఎఫ్. సీ బ్యాంకు బ్రాంచ్ ను రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… బ్యాంకుల యొక్క సేవలు ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నచిన్న వ్యాపారస్తులు కూడా బ్యాంకుల యొక్క సేవలు ఉపయోగించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. డీ ఎఫ్. సీ బ్యాంకు సర్కిల్ హెడ్ పవన్ కుమార్, క్లస్టర్ హెడ్ వీర్ రాజ్ విన్నా కోట, బ్రాంచ్ మేనేజర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కోడూరు అంజయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదు

## వాడితే జరిమానా తప్పదు..



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మునిసిపాలిటీ లో తోపుడుబండ్ల వ్యాపారులు తీరు మారడం లేదని ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని అవగాహన కల్పించిన ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు. బుధవారం నాడు మున్సిపాలిటీ అధికారులు కొత్త బస్టాండ్ ఏరియా లో ప్లాస్టిక్ రైడింగ్ చేసి 120' సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉపయోకిస్తునందుకు 20 కేజీ ల ప్లాస్టిక్ నీ పట్టుకొని 3000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సైదులు గారు, ఎస్ డబ్ల్యు ఎం కన్సల్టెంట్ వెంకట్ నాయక్ గారు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వీరేశం మరియు జవన్ లు అంబాజీ,శివ పాల్గొనడం జరిగింది.

# వివిధ గ్రామాల చెరువులలో చేపలను వదిలిన టిఆర్ఎస్ నాయకులు



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ కిష్టాపూర్ మర్డి బిబిపేట్ గ్రామంలో నీ చెరువులో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజున ఒక్క లక్ష యాభై వేల చేప పిల్లల పంపిణీ చేసి చెరువుల్లో వదిలిన టిఆర్ఎస్ నాయకులు ఆత్మ చైర్మన్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ్ సింగ్ కల్హేర్ జెడ్పిటిసి నరసింహారెడ్డి ఎంపీపీ గుర్రపు సుశీలా అంజయ్య గ్రామ టిఆర్ఎస్ నాయకులు ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు కిష్టారెడ్డి రవిందేరెడ్డి కె.బాగమ్మ టిఆర్ఎస్ నాయకులు జలంధర్ ఎంపీటీసీ అంజయ్య శ్రీనివాస్ భూమయ్య జ్ఞానేశ్వర్ శ్రీను పండురంగారెడ్డి మాజీ ఎంపీటీసీ కిష్టగౌడ్ ఫిషేర్స్ ఆఫీసర్స్ గ్రామ ప్రజలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

3

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్



మనోహరాబాద్ :మేజర్ న్యూస్ :- ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన రుక్మాపురం నరసయ్య అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరు అయిన రూ. 58వేల విలువగల చెక్కును ప్రతాపరెడ్డి లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షులు పురం మహేష్, నాయకులు రవి, వార్డు సభ్యులు బంటు శ్రీశైలం, పురం సత్యనారాయణ, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత కు ఘన స్వాగతం పలికిన మెదక్

## మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెళ్ళ మల్లిఖార్జున్ గౌడ్



మెదక్ మేజర్ న్యూస్ : కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో త్రిలింగేశ్వర ఆలయ దర్శనానికి మెదక్ జిల్లా కేంద్రం గుండా వెళుతున్న రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కు మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్ గౌడ్ తెరాస నాయకుల తో కలిసి పూల తో స్వాగతం పలికారు. అనంతరం తలపాగా బహూకరించి శాలువాతో సన్మానించారు. దింతో పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ భారీ బాణసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ ,రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్ , యువ న్యాయవాది జీవన్ రావు , వేణుగోపాల్ రావు, కౌన్సిలర్ సమియొద్దిన్ , కిషన్, కసాపురం మధు, గుండారం కిరణ్ గౌడ్ , శాంసన్ బాణీ , టిఆర్ఎస్వి నాయకులు కసాపురం కిరణ్ , బత్తుల ప్రసాద్ , ఉమర్ , జుబ్బైర్ ,ఆమెర్ , సచిన్ , యాదగిరి, గుండు బాలరాజు, నగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణం షాప్‌లపై ప్లాస్టిక్ కవర్ల కోసం రైడింగ్

**మున్సిపల్ కమిషనర్ యాదగిరి**



రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీ కిరాణా షాపుల లో ప్లాస్టిక్ బ్యాగుల పైన రైడింగ్ చేయడం జరిగింది మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ వరకు కిరాణా షాపులలో రైడింగ్ చెయ్యగా ప్లాస్టిక్ కవర్లు 4 కిరణం షాపులలో స్వాధీనం చేసుకోవడం జరిగింది వారికి 3500 వేయించడం జరిగిందన్నారు అదే మాదిరిగా పట్టణంలో ప్లాస్టిక్ వల్ల పర్యావరణం కాలుష్యం ఏర్పడడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతోంది నందున వల్ల బంద్ చేయాలని తెలిపినారు మళ్లీ రెండోసారి దొరికినచో పదివేల రూపాయలతో పాటు పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ బిల్ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ పోచమ్మల శంకర్ కాలేరు ప్రసాద్ రావు వార్డ్ ఆఫీసర్లు శివరాజ్ ఎల్లయ్య కరుణాకర్ వెంకటస్వామి బల్ల శ్రీనివాస్ మనోజ్ ప్రవీణ్ రమేష్ పద్మ పాల్గొన్నారు

# జోగిపేట లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**ఎస్ఐ సామ్యానాయక్ : 215 మందికి ఉచిత వైద్య పరీక్షలు**



అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ఇతర సామాజీక సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందని జోగిపేట ఎస్ఐ సామ్యానాయక్ కొనియాడారు. బుధవారం జోగిపేటలోని డీఎన్.రెడ్డి అసుపత్రిలో జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి బాలాజీ, మెడికవర్ అసుపత్రుల సహకారంతో ఉచిత ఎముకల, గుండే సమస్యల ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిభిరానికి వచ్చిన వారికి సుమారు 215 మందికి ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఈసీజీని చేయగా, టుడీకోకు 50 శాతం, ఎక్స్ రేకు 25శాతం రాయితీని కల్పించారు. మెడికవర్, బాలాజీ అసుపత్రుల నుంచి వచ్చిన డాక్టర్‌లు వేణుగోపాల్, సందీప్ కుమార్ రెడ్డిలు రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సామాజీక సేవా ధృక్పథంతో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సేవలు నిరంతరం కొనసాగిస్తూనే ఉండడం సంతోషకరమన్నారు. రాబోవు రోజుల్లో క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. అనంతరం క్లబ్ సభ్యులు డాక్టర్‌లు వేణుగోపాల్, సందీప్ కుమార్ రెడ్డి, ఎస్ఐ సామ్యానాయక్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోగ్రాం చైర్మన్ డాక్టర్ అనంతరెడ్డి, జోన్ చైర్మన్ ఎ.రాంబాబు, క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి పి.సంతోష్, కొశాధికారి రాజు, సభ్యులు దయాకర్, సంతోష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జీగా బాధ్యతలు స్వీకరించిన పోచబోయిన శ్రీహరి యాదవ్



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల కాపర్ల సహకార సంఘం పర్సన్ ఇంచార్జీగా పోచబోయిన శ్రీహరి యాదవ్ బుధవారం సంగారెడ్డి పట్టణంలని జిల్లా పశువైద్యశాలలో ఉన్న సంబంధిత కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన మొదటి కార్య క్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని 103 ప్రైమరి మరియు సంబ్ సెంటర్లకు మొదటి విడతగా పశువైద్యానికి సంభందించిన 41 రకాల మందులను పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా పశువైద్యుల సమక్షంలో ఈ మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీహరి యాదవ్ ను రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గండి మల్లేష్ యాదవ్, ఆదిలింగం యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ సిబ్బంది



తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజు పల్లి లో గల .గీతారెడ్డి కాలనీలో ప్రభుత్వ భూమి దుర్వినియోగం అవుతుందని తెలుసుకున్న. రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని అక్కడ ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నారు . 15 గుంటల భూమిలో హద్దురాలు పాతినట్టు తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వాటిని తొలగించి. అక్కడ ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జై భారత్ రెడ్డి తో పాటు సర్వేర్ బాలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పొడు భూముల సర్వేకు వెళితే దాడులు

- దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ ఫిర్యాదు చేసిన అటవీశాఖ అధికారులు



మెదక్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం పోడు భూముల సర్వే ప్రారంభం అయినప్పటి నుండి అటవీశాఖ అధికారుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయని మాకు భవిష్యత్తు లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ ప్రతిమాసింగ్ అటవీశాఖ అధికారులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుత్బుద్దీన్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం లో డ్యూటీ లో ఉన్న ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ ను వేట కొడవళ్ళతో దాడి చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.అదే తరహాలో మెదక్ జిల్లా పెద్ద శంకరం పేట రేంజ్నామపూర్ వసూలు అడవిలో ప్లాంటేషన్ ధ్వంసం చేస్తున్నారనే సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు వికాస్, రమేష్,మహేష్ గౌడ్,హరినాయక్ ల పై దాడి జరిగిందని వారు ప్రాణాలతో బయట పడ్డారని తెలిపారు. ఇట్టి కేసులో ఇప్పటికి ఎలాంటి పురోగతి లేదన్నారు. పొడి భూముల సర్వే మొదలు నుండి అటవీ అధికారుల పై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కావున అటవీశాఖ సిబ్బంది భయంతో విధులు నిర్వహిచాల్సి వస్తుందన్నారు. కావున భవిష్యత్తు లో మా పై ఎలాంటి దాడులు జరగ కుండ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఆయన వెంట తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షురాలు గీత, ఉపాధ్యక్షులు ప్రియాంక,ప్రధాన కార్యదర్శి కిష్టయ్య తో పాటు సిబ్బంది ఉన్నారు.

# సుకన్య సమృద్ధి యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

## సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్ : ఆడపిల్లలకు భరోసానిచ్చే సుకన్య సమృద్ధి యువజన పథకాన్ని అర్హులైన వారు సద్వినిగం చేసుకోవాలని సంగారెడ్డి తపాలా శాఖ సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్ అన్నారు... సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ను పది సంవత్సరాలలోపు ఆడపిల్లలు కలిగిన ప్రతి ఒక్కరు తీసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన కోరారు. బుధవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం మక్త లక్ష్మాపూర్ గ్రామంలో తపాల శాఖ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి అకౌంట్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు, పెళ్ళికి ఈ పథకం ద్వారా పొదుపు చేసిన మొత్తం లాభం ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. మక్త లక్ష్మాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల లోపు కలిగిన బాలికలందరికీ సుకన్య సమృద్ధి అకౌంట్ ను ఉచితంగా ప్రారంభించి ఇవ్వడానికి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆసురి మురళి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితా రమేష్, ఉపసర్పంచ్ పోచయ్య, ఆకుల ప్రభాకర్, పంచాయతీ సెక్రెటరీ గౌసియా బేగం, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు మానయ్య, విజయకుమార్, రాఘవేందర్, సాయిరాం, గంగారాం, ఏ బి పి ఏం లు తుకారాం, బీరప్ప, సవిత, నిరంజన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్షతో మానసిక ప్రశాంతత



పెద్ద శంకరంపేట : అయ్యప్ప స్వామి మాల దీక్ష ధరించడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని గురుస్వామి రామచంద్ర చారి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని వేణుగోపాల స్వామి దేవాలయంలో పేట మండలానికి పలువురు స్వాములు అయ్యప్ప దీక్ష ధారణ ధరించారు.. ఈ సందర్భంగా గురుస్వామి రామచంద్రాచారి మాట్లాడుతూ 41 రోజులపాటు అయ్యప్ప స్వామి కఠిన నియమాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని దీక్ష పూర్తి చేయాలన్నారు.. అయ్యప్ప స్వామి మాల వేసుకోవడం వల్ల మనిషికి అన్ని విధాల ప్రశాంతతతో పాటు మంచి జరుగుతుందన్నారు... ఈ కార్యక్రమంలోగురు స్వాములు వెంకట్రావు రామన్న.. కుంట్ల రాములు. సాయిరాం. శివ మచ్చేందర్ వెంకట్ రాములు.. శ్రీహరి నరేష్... అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### పాఠశాల పునరుద్ధరణ పనుల్లో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 15 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేత



రామచంద్రపురం మేజర్ న్యూస్ : నిర్మాణ పనుల్లో కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. గత కొద్ది రోజుల క్రితం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా చేపడుతున్న నిర్మాణ పనుల్లో స్లాబ్ కూలి ప్రమాదవశాత్తు శేఖర్ అనే కార్మికుడు మృతి చెందారు. సంబంధిత కాంట్రాక్టర్ తో చర్చించిన అనంతరం, 15 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించేందుకు వారు అంగీకరించారు. ఈ మేరకు బుధవారం మృతుడు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా నష్టపరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో కార్మికుడు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

## హెల్త్ సూపర్వైజర్ భూమయ్య



పెద్ద శంకరంపేట్ : విద్యార్థులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పెద్ద శంకరంపేట హెల్త్ సూపర్వైజర్ భూమయ్య అన్నారు.. బుధవారం పేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.. విద్యార్థినిలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని.. పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు.. కేజీబీవీ విద్యాలయంలో విద్యార్థినులందరికీ మౌలిక వసతులతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో పేట పిహెచ్ఎన్ సంపూర్ణ.. సిబ్బంది వెంకటేష్.. కేజీవి బి ప్రిన్సిపల్ నాగరాణి.. సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

## మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్



మెదక్ మేజర్ న్యూస్ ; విద్యార్థులు ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు తథ్యం అనిమెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ' లైఫ్ సైన్సెస్ ' విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ ప్రిన్సిపాల్ గణపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రూరల్ సిఐ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలను సాధిస్తామన్నారు. చదువే కాకుండా అన్ని రంగాలలో ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు డీజే ఆటపాటలతో పాత, కొత్త విద్యార్థులంతా కలిసి గ్రూప్ డాన్సులతో హోరెత్తించినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ ,డాక్టర్ దినకర్ ,డాక్టర్ సుధాకర్ సరితరాణి, జ్యోతిర్మయి రాజు ,మురళి ,తదితరుల తోపాటు విద్యార్థులు ఉన్నారు.

# ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



పెద్దశంకరంపేట(మెదక్):పేట మండలంలో పుట్టపర్తి సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక మానిక్ ప్రభు మందిరంలో సత్యసాయిబాబా భక్తబృందం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భజనలు, కీర్తనలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సత్యసాయిబాబా చూపిన దారిలో అందరూ నడవాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో మారుతిరావ్, లక్ష్మి, మల్లేషం, వీరయ్య, కిషన్నేట్, రాణి, కమలమ్మ, రాంచందర్, సాయితేజ, వ జ్రమ్మ, సురేఖ, రుక్మిణి, శకుంతల, సోమలక్ష్మి, లక్ష్మన్ తదితరులున్నారు.

# పార్క్ ప్రారంభోత్సవం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : గౌరవ ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు చేతులమీదుగా ప్రారంభం కానున్న శ్రీ సాయి నగర్ కాలనీ థీమ్ పార్క్,డివిషన్లో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ రోజు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ బాలయ్య మరియు ఎలక్ట్రిసిటీ ఏఈ ప్రశాంత్, ఎలక్ట్రికల్ ఈఈ ఇంద్రదీప్, ఏఈ రామ్మోహన్,శానిటేషన్ సూపెర్వైసోర్ వెంకటేశ్వర్లు,లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్,ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమన్ మరియు ఇతర విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి థీమ్ పార్క్ లో పర్యటించిన పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. అలాగే థీమ్ పార్క్లో ఉన్న వాల్ పెయింటింగ్, ఓపెన్ జిమ్ ఐటమ్స్, మొక్కలను, సిట్టింగ్ సోఫాస్, వెయిటింగ్ హాల్ ను సందర్శించి త్వరగా చివరగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ముస్తాబు చెయ్యండి అని అధికారులకు కార్పొరేటర్,ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది.

# వివిధ పనులకు శంకుస్థాపనలు చెసిన ఎంపి కొత్త



మిరుదొడ్డి..మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో కోటి 28 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకుభూమి పూజ శంకుస్థాపనలు చేసిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి.మిరిదొడ్డి మండలంలోని పలు గ్రామాలలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా మండలంలోని చెప్యాల, మల్లుపల్లి, కాస్లాబాద్, మిరుదొడ్డి, లక్ష్మి నగర్, ఆరేపల్లిగ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలకు, అంగన్వాడి భవనాలకు, ఓపెన్ జిమ్లకు, ఇంకా ఇతరత్రా వాటికి సంబంధించి మొత్తం కోటి 28 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు.అనంతరం.ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.మంత్రి హరీష్ రావు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మిడిదొడ్డి మండలానికి కోటి 28 లక్షల నిధులతో 6 గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపన చేసేయడం జరిగిందని, ఇతర కుల సంఘాలు కూడా కమ్యూనిటీ భవనాల గురించి అడుగుతున్నారని త్వరలో వారికి కూడా నిధులుఇప్పిస్తామని,ముఖ్యమంత్రి హయాంలో పల్లెలన్నీ పట్టణాల వలె అన్ని అన్ని హంగులతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల జడ్పిటిసి, మండల డిసిడిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య ఎంపీపీ,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.సర్పంచ్ సిద్ధి భారతి భూపతి గౌడ్.ఆత్మకమిటి చెర్మణ్ నమిలే భాస్కరాచారి.డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య.మార్కెట్ కమిటీ చెర్మణ్ వల్లాల సత్యనారాయణ.సర్పంచులు రాములు.పిట్ల సత్యనారాయణ.గూళ్ల పుష్ప బాగులు. చుక్క శంకర్.బాల్ నర్సింలు.మార్కెట్ కమిటీ వైస్ చెర్మణ్ సల్లూరి మల్లేశం గౌడ్.టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి. నాయకులు సిద్ధి భూపతి గౌడ్.పర్శరాంలు గౌడ్.గొట్టం రాద కృష్ణ. నర్సింహ్మారెడ్డి.మల్లేశం.నారాయణ రెడ్డి. రాంరెడ్డి.కనకయ్య. రుద్రారం రాంరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

కొండపాక మేజర్ న్యూస్ : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు బుధవారం మండల పరిధిలోని కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్తి కావచ్చిన మన ఊరు మనబడి పథకంలో పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారుగా మ3.02 లక్షల తో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు పాఠశాలలో చేపట్టిన కలరింగ్ లను ఆయన వీక్షించారు కలరింగ్ కొంచెం నాణ్యతతో కూడిదగా ఉండాలని చూడడానికి కార్పొరేట్ పాఠశాల మాదిరిగా కనిపించారని తెలిపారు చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మకు సూచించారు పనులు పూర్తి అయ్యాక అన్ని సక్రమంగా ఉంటేనే నిర్మాణ ఏజెన్సీలను పూర్తి అయినట్లుగా సర్టిఫికెట్ అందించాలన్నారు తరగతి గదిలో ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు వేయించి గమనించారు పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రంలో వంటగది వంట సరుకులను గర్భిణీ లకు అందించవలసిన పోషక పదార్థాలను తనిఖీ చేశారు అంగన్వాడి పాఠశాలలో పిల్లలు ఎంతమంది వస్తున్నారు వారి ఎదుగుదల సంబంధిత ఆరెంజ్ గ్రీన్ జోన్లలో ఎంతమంది ఉన్నారో ప్రో చాట్ మాస్టర్ల వివరాలను అంగన్వాడి టీచర్ పరిపూర్ణ కలెక్టర్ తెలిపారు మాస్టర్ లో వాడే విధానాన్ని మెరుగుపరచుకోవాలని అంగన్వాడీ టీచర్లు కలెక్టర్ హెచ్చరించారు పాఠశాల ఆవరణ మొత్తం తిరిగి కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు పరిశీలించారు ఎల్లప్పుడు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి వారము టీచింగ్ పౌడర్తో శుభ్రపరచుకోవాలని సూచించారు పాఠశాల ఆవరణలో ఎలాంటి చెత్త చెదారం ఉండకుండా చూసుకో వాలని తెలిపారు అవసరంలేని పాత వస్తువులను తీసివేయాలని అధికారులు ఎప్పటికప్పుడు వస్తుంటారని అన్ని సక్రమంగా తీర్చిదిద్దుకోవాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు అనంతరం నూతనంగా నిర్మించిన కుకునూరు పల్లి తహసిల్దార్ కార్యాలయం పనులను పరిశీలించారు అనంతరం మాంగోలు గ్రామంలో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు పంప్ హౌస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు గ్రామంలో ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్ చారి మండల గ్రామ ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణ చర్యలతోనే కత్తెర పురుగు నివారణ

## వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండల వ్యాప్తంగా ఈ సంవత్సరం 1125 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి కూడా మొక్కజొన్న మార్కెట్లో మంచి ధర ఉందా నేపథ్యంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే 10 నుండి 20 శాతం పెరిగే అవకాశం ఉంది ఈ నేపథ్యంలో మొక్కజొన్న పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ వివరిస్తూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల మొక్కజొన్నకు తొలిదశలో కాండంతొలుచు పురుగు మరియు కత్తెర పురుగు సోకే అవకాశం ఉంది కత్తెర పురుగుల ఉధృతిని తొలి దశలోనే అరికట్ట లేక పోయినట్టయితే వీటి ఉధృతి పెరిగి పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం తో పాటుగా కొన్ని సందర్భంలో పంటను తీసివేసి వేరే పంట వేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది కాబట్టి రైతులు కత్తెర పురుగు పట్ల అప్రమత్తతతో ఉండి తగు నివారణ చర్యలు చేపట్టాలని సాధారణంగా రైతులు ఉధృతి కనబడగానే రసాయన పురుగు మందులపై ఆధారపడడం జరుగుతుంది కేవలం రసాయన పురుగు మందులు పిచికారి చేయడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటు పురుగులకు. పురుగు మందులకు తట్టుకునే రోగనిరోధక శక్తి పెరగడంతో పాటుగా నేల కాలుష్యం అదేవిధంగా పంట దిగుబడిలో పురుగు మందుల అవశేషాలు ఉండటం పంట ఉత్పత్తులను తినేటటువంటి మనుషులకు ఇతర పశుపక్షాదులకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఇందులో భాగంగా ఎకరానికి 5-10 పక్షి స్థావరాల ను ఏర్పాటు చేసుకోవడం, 4-6 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవడం, మొక్కజొన్న సుడులలో ఇసుక లేదా బొగ్గు పొడిని వేయడం, తౌడు బెల్లము వందమిల్లి లిటర్ల తయోడికార్బ్ లేదా 200 మిల్లీలీటర్ల మోనోక్రోటోపాస్ కలిపి ఉండలుగా చేసి విషపు ఏరాలను క్షేత్రంలో అక్కడక్కడ పెట్టడం చిట్టచివరి అస్త్రంగా కార్బో ప్యూరన్ గుళికలను సుడులలో వేసుకోవడం లేదా ఇమామెక్టిన్ బెంజోఏట్ 80 ఐఝబ ' వేప నూనె 750 మిల్లీలీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే కత్తెర పురుగులు సమర్ధవంతంగా అరికట్టవచ్చు కత్తెర పురుగు నివారణ కోసం మందులు పిచికారి చేసినప్పుడు మందు యొక్క ద్రావణం నీరు సుడులలో పడి బాగా ఇంకేటట్టు పిచికారి చేయాల్సి ఉంటుంది అదేవిధంగా కార్బో ఫ్యూరాన్ గుళికలను సుడులలో వేసిన తర్వాత ఆ మొక్కజొన్న పంటను పశువులు మేయకుండ జాగ్రత్త వహించాలి ఈ కార్యక్రమంలో దామర చెరువు సర్పంచ్ శివప్రసాద్ మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు రైతు ప్రభాకర్ పాల్గొన్నారు.

# పంచలోహ విగ్రహాన్ని అపహరించిన దుండగులు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక శివారులో రాజీవ్ రహదారి పక్కనే ఉన్న శ్రీ గాయత్రి మాత పంచవర్ణ ము కాల పంచలో విగ్రహాన్ని గుర్తుతెరని దుండగులు అపహరించా రని కుకునూరు పల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపారు ఆలయ పూజారి సిద్దిపేటలో నివాసం ఉంటున్న సంతోష్ శర్మ రోజు మాదిరిగానే గాయత్రి ఆలయంలో పూజలు నిర్వహించి తాళం వేసుకొని సాయంత్రం ఇంటికి వెళ్లిపోయారు మర్నాడు మధ్యాహ్నం పక్కనే ఉన్న వ్యవసాయ భూమి చేసుకుంటున్నా సు నా భి గుడి వద్దకు వచ్చి చూడగా వెనుక నుండి కిటికీ గడ్డపారులతో పే కిలించి ఉండగా గమనించిన అతను పూజారి సంతోష్ శర్మకు ఫోన్ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు తెల్లవారుజామున ఆలయానికి వచ్చి చూడ గా ఆలయంలోని పంచలోహాలతో చేసిన విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు ఎవరు అపహరించినట్లు ఉగ్రహించి కుకునూరు పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్ఐ పుష్పరాజు సంఘటన స్థలానికి చేరుకొని ఆలయంలో పర్యవేక్షించారు పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..




బెజ్జంకి,సూర్యన్యూస్: అధునిక సాంకేతిక పరిజ్ఞానం విసృతంగా అందుబాటులోకి రావడంతో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగియుండాలని ఎస్ఐ నరేశ్ రెడ్డి సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలోని విద్యార్థులకు సైబర్ నేరాలు,పోక్సో చట్టం,షీ టీమ్స్ విధులపై ఎస్ఐ నరేష్ రెడ్డి అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు,వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు.ఎఎస్ఐ ముజీభ్,పద్మ ప్రకాశ్,స్వామి, ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హర్జిత్ కౌర్, భోదన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్పీ జన్మదిన వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్: బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో ఆర్డీనేటర్ ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ జన్మదిన వేడుకలు బుధవారం మండల బీఎస్పీ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

# హుస్నాబాద్ కు సబ్ కోర్టును సాధించుకుందాం

-న్యాయ వాదుల రిలే నిరాహారదీక్షలకు అఖిల పక్ష నేతల సంఘీభావం
-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



హుస్నాబాద్ మేజర్ న్యూస్:నియోజకవర్గ కేంద్రంలో సబ్ కోర్టు లేకపోవడం వల్ల వివిధ కేసుల విచారణ న్యాయం కోసం బాధిత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బుధవారం నాడు హుస్నాబాద్ మున్సిఫ్ కోర్టు ముందు 3వ రోజు రిలే నిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపేందుకు హాజరైన సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ లో సబ్ కోర్టును సాధించుకునేందుకు
రాష్ట్ర హార్దిక,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్,తో కలిసి స్వార్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్ సమన్వయం చేసుకొని 4 రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలిసి హుస్నాబాద్ కు సబ్ కోర్టును సాధించుకునేంతవరకు విశ్రమించేదిలేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.అనంతరం రిలే నిరాహార దీక్షలో శిబిరంలో కుర్చున్నా న్యాయవాదులు జెరిపోతుల రవిందర్,కొంకటి శ్రీనివాస్,జుంలా నాయక్, రఘువీర్,చంద్రశేఖర్,బొయిని సురేష్,సంధ్య లను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి యెడల వనేష్,ప్రముఖ న్యాయవాది సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బద్దిపడగ రాజారెడ్డి,కొహెడ కొమురయ్య,కాంగ్రెస్ జిల్లా నాయకులు కేడం లింగమూర్తి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత,వైస్ చైర్మన్ అయిలేని అనిత,టిడిపి జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాస్,వరియోగుల శ్రీనివాస్,బిజెపి నాయకులు కొమటి సత్యనారాయణ,మున్సిపల్ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర దేవాలయంలో కార్తీకమాస అమావాస్య పూజలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని కర్చల్ గ్రామంలో వెలసిన సంగమేశ్వర్ దేవాలయంలో కార్తీక అమావాస్య ను పురస్కరించుకుని బుధవారం నేరెడి గుంట వాస్తవ్యులు పట్లోళ్ల చేన్నప్ప పటేల్ ప్రమీల దంపతులు, మంజుల గంగాధర్ పటేల్, జ్యోతి శంకర్ పటేల్ దంపతులు , రాళ్ళబండి విద్యావతి గార్ల ఆధ్వర్యంలో స్థానిక కర్చల్ సంగమేశ్వర్ దేవస్థానం నందు అభిషేకంచేశారు. కార్య్యక్రమం లో మాజీ సర్పంచ్ గంప శంకర్ దంపతులు , నెరడిగుంట ఎంపీటీసీ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ నాగన్న, నాయకులు సురేష్ పటేల్ , రాజేశ్వర్, రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎసిపి రమేష్



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ పోలీస్ స్టేషన్ ను బుధవారం గజ్వేల్ ఏసిపి రమేష్ సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, నమోదైన కేసుల, పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఎస్సై షేక్ మహబూబ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలు సమాజంలో విషాధాన్ని నింపుతున్నాయని మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులో పోలీసులు ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. ప్రజల జీవనశైలితో పాటు నేరాల స్వరూపం కూడా మారుతుందని, నేటి జీవన చిత్రంలో ఆన్లైన్ మోసాలు సర్వసాధనం అయ్యాయని ఎవరో ఒకరు ఏదో ఒక సమయంలో మోసాలకు గురవుతున్నారన్నారు. అటువంటి నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాలలో సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పని చేయని సీసీ కెమెరాలు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ కమలాకర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాములు దగ్ధం



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండలం టెంకంపేట గ్రామంలో గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి ఇద్దరు రైతుల గడ్డివాములను తగలబెట్టారు. గ్రామస్తుల వివరాల ప్రకారం మండలంలోని టెంకంపేట గ్రామానికి చెందిన శేరి బిక్షపతి, శేరి స్వామి లకు చెందిన గడ్డివాములు పక్కపక్కనే ఉండడంతో రాత్రి గుర్తు తెలియని దుండగులు తగలబెట్టడంతో గడ్డివాములు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. దీంతో రైతులకు సుమారు 30 వేల వరకు నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న గజ్వేల్ అగ్నిమాపక యంత్రం అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేసింది. కానీ అప్పటికే గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి.

# ఏఐటీయూసీ మహాసభను విజయవంతం చేయాలి

-ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి




రాయపోల్, మేజర్ న్యూస్: ఏఐటీయూసీ రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 27, 28, 29 న యాదగిరిగుట్టలో జరగనున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం తిమ్మక్క పల్లి లో ఏఐటీయూసీ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలని ఈ మహాసభలలో తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలను మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ, భవన, గ్రామపంచాయతీ కార్మికులు దుర్గయ్య, రాజయ్య, బాలయ్య, మల్లయ్య, నరసింహారావు, నర్సింలు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో తనిఖీ

జెడ్పి సీఈవో వెంకట శైలేష్



తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జెడ్పి సీఈవో ,రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ప్రతి సంవత్సరం లాగా ఎంపీడీవో కార్యాలయంలోని రికార్డులను పరిశీలించినట్లు పేర్కొన్నారు, అలాగే అభివృద్ధి పనులకు పైన కూడా ఏ గ్రామంలో ఏమేమి అభివృద్ధి పనులు జరిగాయని ఆరా తీశారు అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి పాల్గొన్నారు.

# సాయిబాబా ట్రస్టులో సిఐ రవికుమార్ దంపతుల అన్నదానం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ సాయిబాబా ట్రస్ట్ లో విశేష పూజలు నిర్వహించి ,షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామస్తుడు, బోయినిపల్లి సి. ఐ రవికుమార్ గౌతమి దంపతుల అధ్వరంలో కార్తిక మాసం సందర్భంగా, తూప్రాన్ సాయిబాబా ట్రస్టులో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం సిఐ రవికుమార్ మాట్లాడుతూ ,అన్ని దానంలో కన్న అన్నదానం మహగోప్పదాని, ఎన్ని సిరిసంపదలు ఉన్నా అన్నదానం చేయడం వలన త్రుప్తీ నీస్తుంది అని తెలిపారు, ఈకార్యక్రమంలో,ప్రజా ప్రతినిధులు సాయిబాబా ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.